# శ్రీ వాసవి మాత ఆలయంలో ప్రత్యేక పూజలు



యాడికి, మార్చి 13 (అనంత ప్రభ)
యాడికి మండల కేంద్రంలోని శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి ఆలయంలో మాస పౌర్ణమి సందర్భంగా శ్రీ వాసవి మాతకు ఆలయ అర్చకులు భక్తుల ఆధ్వర్యంలో సుప్రభాత సేవ, పంచామృతాభిషేకం, కుంకుమార్చన, మొదలైన ప్రత్యేక పూజలు నిర్వహించారు. పూజాది కార్యక్రమాల అనంతరం మాస పౌర్ణమి సందర్భంగా 11 మంది దంపతుల చేతుల మీదుగా శ్రీ రమా సత్యనారాయణ స్వామి వ్రతాన్ని నిర్వహించారు. అనంతరం ఆలయ కమిటీ వారు భక్తులకు తీర్థప్రసాదాలు పంపిణీ చేశారు

# నేడు శ్రీ లక్ష్మీ చెన్నకేశవ స్వామి రథోత్సవం



యాడికి, మార్చి 13 (అనంత ప్రభ)
యాడికి మండల కేంద్రంలోని శ్రీ శివ లక్ష్మీ చెన్నకేశవ స్వామి బ్రహ్మోత్సవాలు ఈనెల 7వ తేదీ నుంచి ప్రారంభమయ్యాయి. బ్రహ్మోత్సవాల్లో భాగంగా రోజుకు ఒక వాహనంపై స్వామివారు భక్తులకు దర్శనమిచ్చారు. నేడు స్వామివారికి కల్యాణోత్సవం రథోత్సవాన్ని నిర్వహిస్తున్నట్లు ఆలయ కమిటీ వారు తెలిపారు. జెసి ఫ్యామిలీ ఆధ్వర్యంలో నేడు జరగనున్న శ్రీ శివలక్ష్మి చెన్నకేశవ స్వామి కళ్యాణం, రథోత్సవాన్ని ఘనంగా నిర్వహిస్తున్నట్లు ఈ కార్యక్రమానికి వేలాదిమంది ప్రజలు భక్తులు తరలివస్తారని తెలిపారు

# విద్యార్థులతో వెట్టి చాకిరీ పనులు - బడి పిల్లలా? పని పిల్లలా?!



ఉరవకొండ, మార్చి 13 (అనంత ప్రభ)
అనంతపురం జిల్లాలోని బొమ్మనహాల మండలం దర్గా హొన్నూరు ఉన్నత పాఠశాలలో చదివే విద్యార్థులతో కొందరు ఉపాధ్యాయులు వెట్టి చాకిరీ పనులు చేయిస్తున్నారనే విమర్శలు సర్వత్ర వినిపిస్తున్నాయి. శక్తికి మించిన బియ్యం బస్తాలను భుజాల మీద వేసుకొని తరలిస్తున్నారు. ఉపాధ్యాయులు మాత్రం కళ్ళప్పగించి చూస్తున్నారు.

– చదువుకునే ఆసక్తి ఉన్న పేద విద్యార్థులు గురువులు మాట కాదనలేక వస్తువులను తరలిస్తున్నారు. ఉపాధ్యాయులు స్థానికంగా అందుబాటులో ఉండరు. ఇష్టారాజ్యంగా విధులు నిర్వర్తిస్తున్నారు. సుదూర ప్రాంతాల నుంచి ఆలస్యంగా విధులకు హాజరవుతున్నప్పటికీ స్థానిక మండల విద్యాధికారి, జిల్లా విద్యాధికారి చోద్యం చూస్తున్నారు.

– ఇక జిల్లా విద్యాధికారి బాధ్యతలు స్వీకరించినప్పటి నుంచి ఇప్పటివరకు ఏ మండలంలోని ఏ ఒక్క పాఠశాల తనిఖీ చేసిన పాపాన పోలేదు. మండల విద్యాధికారి తనిఖీ అంతంత మాత్రమే.

– ఉపాధ్యాయుల పనితీరు అలా, ఎంఈఓ తీరు ఇలా జిల్లా డీఈవో పనితీరు ఎలా అందరూ అందరి అని చెవులు కోరుకొంటున్నారు.

– సమగ్ర విచారణ జరిపించి విద్యా ప్రగతికి తోడ్పడని ఉపాధ్యాయులపై, అలాగే విద్యార్థుల ను పని మనుషులుగా మార్చిన వారిపై శాఖపరమైన చర్యలు చేపట్టాలని జిల్లా కలెక్టర్ ను, జిల్లా ప్రణాళిక అధికారిని, మండల పరిషత్ అభివృద్ధి అధికారిని తల్లిదండ్రులు వేరువేరు ప్రకటనల్లో డిమాండ్ చేశారు

# జై కిసాన్ ఉచిత చలివేంద్రం ఏర్పాటు




ఉరవకొండ, మార్చి 13 (అనంత ప్రభ)
చలివేంద్రాల ఏర్పాటు మరిచారా శీర్షికన మన జన ప్రగతిలో ప్రచురితమైన కథనానికి జై కిసాన్ ఫౌండర్ నాగమల్లి ఓబులేష్ స్పందించారు. ఇందులో భాగంగా తన షాపు ముంగిట ఆయన గురువారం చలివేంద్రం ఏర్పాటు చేశారు.

గవిమత ఉత్తరాధికారి డాక్టర్ కరి బసవ రాజేంద్ర స్వామి చేతుల మీదుగా ఆయన ఈ చలివేంద్రం ఏర్పాటు చేశారు

తన కూతురు నాగమల్లి మనస్వి జన్మదిన పురస్కరించుకొని చలివేంద్రాన్ని ఏర్పాటు చేసినట్లు ఆయన తెలిపారు. వేసవి ముగిసే వరకు ఈ చలివేంద్ర సేవలు ఆయన కొనసాగిస్తున్నట్లు ఓబులేష్ రజనీ దంపతులు తెలిపారు.

# ప్రశాంత వాతావరణంలో హోలీ పండుగను చేసుకోండి...

పుట్టపర్తి, మార్చి 13 (అనంత ప్రభ)
నేడు జరగబోయే, శుక్రవారం, రంగుల పండుగ హోలీ వేడుకలను జిల్లా ప్రజలందరూ ప్రశాంత వాతావరణంలో ఆనందంగా చేసుకోవాలని జిల్లా ఎస్పీ శ్రీమతి వి.రత్న ఐపీఎస్ సూచించారు.

హోలీ పండుగ సందర్భంగా ఎవరు ఎటువంటి గొడవలు అల్లర్లు సమస్యలు జోలికి వెళ్లకుండా ఈ వేడుకలు జరుపుకోవాలని. జిల్లాలోని ముఖ్యమైన, పట్టణాలు ప్రదేశాలు కాలనీలు రహదారులపై పోలీసుల సీసీ కెమెరాలు ఉండటం తో పాటు డ్రోన్లు కూడా వినియోగిస్తామని తెలియజేశారు

బహిరంగా ప్రదేశాలు లో వ్యక్తులు స్వేచ్ఛకు భంగం కలిగేలా ప్రవర్తించరాదన్నారు. ద్విచక్ర వాహనదారులు, సైలెన్సర్లు తొలగించి పెద్ద శబ్దాలు చేసుకుంటూ వెళ్ళరాదని సూచించారు.

హోలీ పండుగ సందర్భంగా కలుషితమైనవి,ప్రమాదకరమైన రంగులు వినియోగించవద్దని పర్యావరణ హితమైన వాటిని వాడాలన్నారు.

ఇతరులకు ఇబ్బందులు కలిగించకుండా ఉత్సాహంగా ప్రశాంత వాతావరణంలో ఈ వేడుకలు జరుపుకోవాలన్నారు.

ఇతరుల పట్ల అసభ్యంగా ప్రవర్తించిన మహిళలను వేధింపులకు గురిచేసిన అటువంటి వారిపై కఠిన చర్యలు తప్పవని ఎస్పీ గారు హెచ్చరించారు

# గజ వాహనంపై దర్శనం ఇచ్చిన శ్రీ లక్ష్మీ చెన్నకేశవ స్వామి



యాడికి, మార్చి 13 (అనంత ప్రభ)
యాడికి మండల కేంద్రంలోని శ్రీ శివ లక్ష్మీ చెన్నకేశవ స్వామి బ్రహ్మోత్సవాలలో భాగంగా గురువారం శ్రీ చెన్నకేశవ స్వామి గజేంద్ర వాహనంపై భక్తులకు దర్శనమిచ్చారు. గురువారం ఆలయంలో స్వామివారి మూలవిరాట్ కు ప్రత్యేక పూజలు అభిషేకాలు నిర్వహించారు, రాత్రి స్వామివారిని ప్రత్యేకంగా అలంకరించిన చిన్న రథంపై శ్రీదేవి భూదేవి సమేత చెన్నకేశవ స్వామి ఉత్సవ విగ్రహాలను ఏర్పాటు చేసే పురవీధుల గుండా ఊరేగించారు. గజేంద్ర వాహనంపై స్వామివారిని దర్శిస్తే కర్మ విముక్తి కలుగుతుందని భక్తుల విశ్వాసం. గురువారం రాత్రి గజవాహనంపై ఆసీనులైన స్వామివారిని దర్శించుకునేందుకు భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. భక్తులకు ఎలాంటి అసౌకర్యాలు కలగకుండా ఆలయ కమిటీ వారు ఏర్పాటు చేశారు ఈ బ్రహ్మోత్సవాల సందర్భంగా ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా యాడికి సీఐ ఎం ఈరన్న తన సిబ్బందితో బందోబస్తు ఏర్పాటు చేశాడు

# హంద్రీనీవా కాలువ లైనింగ్ పనుల శంకుస్థాపన కార్యక్రమం ఏర్పాట్లను పరిశీలించిన నియోజకవర్గ ఇంచార్జ్ హరీశ్ బాబు



ముదిగుబ్బ, మార్చి 13 (అనంత ప్రభ)
ముదిగుబ్బ మండలం, మలక వేముల క్రాస్ వద్ద హంద్రీనీవా కాలువ ద్వారా చెరువులకు నీటి పంపిణీ కోసం లైనింగ్ పనులకు ఈ నెల 15వ తేదీన రాష్ట్ర ఆరోగ్యశాఖ మంత్రి సత్య కుమార్ యాదవ్ శంకుస్థాపన చేయనున్నారు. ఈ కార్యక్రమ ఏర్పాట్లను మంత్రి నియోజకవర్గ ఇంచార్జ్ హరీశ్ బాబు దగ్గరుండి పరిశీలించారు. ఈ సందర్భంగా హరీశ్ బాబు మాట్లాడుతూ, హంద్రీనీవా కాలువ ప్రాజెక్ట్ రాయలసీమ ప్రాంతంలో సాగు మరియు తాగునీటి అవసరాలను తీర్చేందుకు కీలకంగా మారిందని తెలిపారు. కాలువకు లైనింగ్ చేయడం వల్ల నీటి ఆవిరీభవనంతో కలిగే నష్టం తగ్గి, సమర్థవంతమైన నీటి పంపిణీ సాధ్యమవుతుందని పేర్కొన్నారు. ఇప్పటికే ప్రభుత్వం ఈ ప్రాజెక్ట్ పనులను వేగవంతంగా పూర్తిచేయడానికి ప్రత్యేక చర్యలు తీసుకుంటోంది. లైనింగ్ పనుల ద్వారా రైతులకు ఖచ్చితమైన నీటి సరఫరా అందించడంతో పాటు, చెరువుల నీటి నిల్వ సామర్థ్యాన్ని పెంచేందుకు వీలు కలుగుతుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఇరిగేషన్ అధికారులు, ప్రాజెక్టు మేనేజర్ వెంకట్రావు, ముదిగుబ్బ మండల అధ్యక్షులు అంజన్ రెడ్డి, ముదిగుబ్బ మండలం ఎంపీపీ ఆదినారాయణ, బిజెపి నాయకులు బిల్లే శ్రీనివాసులు, అంగజాల రాజు, కుంచపు నరప్ప, మాజీ రూరల్ అధ్యక్షులు భక్తవత్సలం, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

# 15న ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో విజయవాడలో నిరసన దీక్షలు




ఉరవకొండ, మార్చి 13 (అనంత ప్రభ)
విద్యారంగంలో ఉన్న సమస్యలు పరిష్కరించాలని, పెండింగ్ ఫీజు రీయింబర్స్ చెల్లించాలని ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో ఈనెల 15వ తేదీన విజయవాడ లో దీక్షలు చేపట్టనున్నట్లు ఈరోజు పత్రిక సమావేశంలో ఎస్ఎఫ్ఐ మండల అధ్యక్షుడు నందు తెలిపారు..

విద్యారంగ సమస్యల పరిష్కారానికై జరుగుతున్న నిరసన దీక్షలను జయప్రదం చేయండి - ఎస్ఎఫ్ఐ

భారత విద్యార్థి ఫెడరేషన్ (ఎస్ఎఫ్ఐ) ఆధ్వర్యంలో విజయవాడ లో ఈనెల 15వ తేదీన జరిగే నిరసన దీక్షల పోస్టర్ మండల నాయకులు ఆవిష్కరించడం జరిగింది.

ఈసందర్భంగా అధ్యక్షుడు నందు మాట్లాడుతూ విద్య రంగా సమస్యలు పరిష్కారం కోసం ఈనెల విజయవాడ నగరంలో నిరసన దీక్ష చేపట్టడం జరుగుతుందని తెలిపారు. గతంలో ఎస్ఎఫ్ఐ నాయకత్వం చెలో విజయవాడ నిర్వహించే క్రమం లో ప్రభుత్వం చర్చలకు పిలిచి నెల రోజుల్లో సమస్యలు పరిష్కారం చేస్తామని మాట ఇచ్చారని కానీ 3 నెలను గడుస్తున్న ఇప్పటి వరకు సమస్యలు పరిష్కారం కలేదని అన్నారు. 5వేల కోట్లు ఫీజు రీయింబర్స్ బకాయిలను చెల్లిస్తామని హామీ ఇచ్చారని, జీవో నెంబర్ 77 రద్దు చేస్తామని ఇలా అనేక హామీలు ఇచ్చి ఇప్పటివరకు స్పందించక పోవడం దారుణమని ఆయన అన్నారు. కళాశాలకు విద్యార్థులను ఫీజుల కోసం వత్తిడి చేస్తున్నాయని, అప్పు చేసి ఫీజులు కట్టవాల్సి వస్తుందని ఆవేదన వ్యక్తం చేశారు. ఈనెల 15 తేదీన జరిగే నిరసన దీక్ష ను విద్యార్థులు పెద్దయెత్తున పాల్గొనాలని ఆయన అన్నారు.

మాట్లాడుతూ ప్రభుత్వం విద్యార్థుల సమస్యలు పరిష్కారం చేయడంలో చిత్తశుద్ధితో లేదని విమర్శించారు. గత రెండు సంవత్సరాలుగా ఫీజు రీయింబర్స్ ఇవ్వకపోవడంతో విద్యార్థులపై ఫీజుల భారం పడుతుందని, ఫీజులు కట్టలేక అనేక మంది చదువుకు దూరం అవుతున్నారని ఆయన అన్నారు. అంతే కాకుండా జీవో నెంబర్ 77 రద్దు చేస్తామని హామీని నిలబెట్టుకోవాలని, ప్రభుత్వ మెడికల్ కళాశాల ప్రైవేటీకరణ చేయోదని, వెటర్నరీ విద్యార్థులకు 25 వేల స్టైఫండ్ ఇవ్వాలని, పీజీ కామన్ ఎంట్రన్స్ టెస్ట్ రద్దుచేసి యూనివర్సిటీ పరిధిలో నిర్వహించాలని డిమాండ్స్ చేస్తూ ఎస్ఎఫ్ఐ ఈనెల 15 తేదీన విజయవాడ ధర్నా చౌక్ లో నిరసన దీక్ష చేపట్టడం జరుగుతుందని చెప్పారు. ప్రభుత్వం ఇప్పటికైనా స్పందించి సమస్యలు పరిష్కరించాలని ఆయన డిమాండ్ చేశారు. లేనిపక్షంలో విద్యార్థులతో పెద్ద ఎత్తున ఆందోళనలు నిర్వహిస్తామై హెచ్చరించారు

# టీనేజ్ ప్రెగ్నెన్సీస్ , బాల్యవివాహాల పై అవగాహన కార్యక్రమం



కూడేరు, మార్చి 13 (అనంత ప్రభ)
కుడేరు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో గురువారం రోజున హెల్త్ ఎడ్యుటర్ ఎస్. ఎండి. షఫీ విద్యార్థులకు బాల్యవివాహాలు మరియు టీనేజ్ ప్రెగ్నెన్సీ ల నివారణ పై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ బాల్య వివాహాల వలన కలిగే అనర్థాల గురించి అవగాహన కల్పించారు. అమ్మాయిలకు 18 సంవత్సరాలు అబ్బాయిలకు 21 సంవత్సరాలు నిండాకే పెళ్లి చేయాలని అంతకంటే తక్కువ వయస్సులో పెళ్లిళ్లు చేయడం వల్ల అనేక శరీరిక మానసిక ఆర్థిక ఇబ్బందులు ఎదురవుతున్నాయని అన్నారు. బల్య వివాహాల వలన పిల్లల చదువు తో పాటు కెరీర్ పాడై భవిష్యత్ అంధకారం అవుతుందనని అన్నారు. నిర్దేశించిన లక్ష్యాలు చేరుకోలేరని స్థితిలో ,టీనేజ్ ప్రెగ్నెన్సీ లకు కారణమవుతుంది తెలిపారు.

టీనేజ్ ప్రెగ్నెన్సీ వలన తల్లిపిల్లలలో అనారోగ్య సమస్యలు తలెత్తుతాయని, శారీరిక మానసిక సమస్యలకు కారణమవుతాయని అన్నారు. మానసిక ఒత్తిడి, శారీరిక అనారోగ్యంతో పాటు తొందరగా వృధ్యాపం మీదపడడం పిల్లలలో తక్కుక బరువుకల పిల్లలు పుట్టడం, నెలలు నిండని పిల్లలు పుట్టడం పుట్టాక అనారోగ్య సమస్యలతో మరణించడం జరుగుతుందని వివరించారారు.

కావున విద్యార్థులు పెళ్లికి తొందర పడకుండా చదువుపై దృష్టి సారించాలని ,ఎవరైనా తల్లిదండ్రులు బలవంతపు బాల్య వివాహానికి పాల్పడితే 1098 నెంబర్ కి ఫోన్ చేయాలని సూచించారు. అనంతరం లింగవివక్ష నిర్మూలన పి సి పి ఎన్ డి టి చట్టం గురించి వివరించారు.


ఈ కార్యక్రమంలో ఇంచార్జ్ హెచ్ఎం శ్రీదేవి, పి ఈ టి అక్కులప్ప ఏఎన్ఎంలు చంద్రకళ ఇతర ఉపాధ్యాయులు ఆశాలు మాధవి, సుమలత వన్నురమ్మ, అంగన్వాడీ టీచర్లు, కళావతి , నాగలక్ష్మి కుమారి, నిర్మల, తదితరులు పాల్గొన్నారు.

# ఏపీటీఎఫ్ కుందుర్పి మండల శాఖ ఆధ్వర్యంలో చలివేంద్రం



శింగనమల, మార్చి 13 (అనంత ప్రభ)
కళ్యాణదుర్గం నియోజకవర్గం లోని కుందుర్పి మండల కేంద్రంలో ఏపీటీఎఫ్ కుందుర్పి మండల శాఖ ఆధ్వర్యంలో చలివేంద్రం ప్రారంభించారు వేసవికాలం ప్రారంభ దశలోనే ఎండ తీవ్రత ఎక్కువగా ఉండి గ్రామీణ ప్రజలు ఇబ్బంది పడకూడదని మానవతా దృక్పథంతో కుందుర్పి మండల శాఖ స్పందించి చలివేంద్రాన్ని ప్రారంభించడం అభినందించదగ్గ విషయమని పలువురు పేర్కొన్నారు ఈ చలివేంద్రం ఏర్పాటు చేయడంలో ఏపీటీఎఫ్ జిల్లా ఉపాధ్యక్షులు బి బొమ్మయ్య సీనియర్ నాయకులు బీసీ తిమ్మప్ప ఈరప్ప ల ప్రోత్బలంతో చలివేంద్రం ఏర్పాటుకు కృషి చేయడం అంతే విధంగా ఏపీటీఎఫ్ మహిళా విభాగం కార్యకర్తలు కూడా సామాజిక దృక్పథంతో ముందుకు వచ్చి సహాయ సహకారాలు అందించడం పట్ల ఏపీటీఎఫ్ జిల్లా అధ్యక్షులు రాయల్ వెంకటేష్ గౌరవ సలహాదారు బి వెంకటేశ్వర్లు రాష్ట్ర కౌన్సిలర్ టి కృష్ణ జిల్లా కార్యదర్శి చెన్నకేశవులు కుందుర్పి మండల శాఖను అభినందించారు అదేవిధంగా చలివేంద్రం ఏర్పాటు పట్ల కుందుర్పి ఎంఈఓ తిప్పేస్వామి వారిని అభినందిస్తూ సామాజిక సేవ కార్యక్రమాలకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలన్నారు

# ఆర్థిక మంత్రి పయ్యావుల కేశవ్ ఆదేశాలతో కడదరకుంట లో తాగు నీరు కోసం బోరు ఏర్పాటు



కూడేరు, మార్చి 13 (అనంత ప్రభ)
కూడేరు మండలం స్థానిక మండల పరిధిలోని కడదరకుంట గ్రామంలో త్రాగునీటి కోసం ఎన్నో ఏళ్లుగా ఎదురు చూస్తున్న బీసీ కాలనీవాసులకు గురువారం రోజున బోరు ను ఏర్పాటు చేశారు. ఎన్నికల ప్రచారంలో కడదరకుంట ప్రజల విజ్ఞప్తి మేరకు రాష్ట్ర ఆర్థిక మంత్రి పయ్యావుల కేశవ్ ఆదేశాలతో తెదేపా పార్టీ సీనియర్ నాయకులు పయ్యావుల శ్రీనివాసులు సూచనతో గురువారం రోజున గ్రామపంచాయతీ సర్పంచ్ ఆధ్వర్యంలో త్రాగునీటి కోసం బోరును ఏర్పాటు చేశారు. కూటమి ప్రభుత్వం ఎన్నికల్లో ఇచ్చిన హామీనీ నెరవేరుస్తూ కడదరకుంట బీసీ కాలనీలో త్రాగు మరియు అవసరాల కోసం బోరు ను ఏర్పాటు చేయడంతో బీసీ కాలనీ ప్రజలు మరియు తెదేపా నాయకులు మంత్రికి ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కూడేరు సర్పంచ్ మీనుగ లలితమ్మ, వార్డ్ మెంబర్ మంగలి రామాంజనేయులు, గుండారపు రంజిత్, గంటముక్కల రమేష్, హెచ్ ఓబుళపతి, పయ్యావుల గణేష్, పెద్దన్న, నారాయణస్వామి, వడ్డే పెద్దన్న ,వడ్డే అంజి ,సంగప్ప నాయకులు కార్యకర్తలు గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

# గ్రౌండ్ వ్యాలిడేషన్ నిర్వహించిన రీసర్వే అధికారులు




కూడేరు, మార్చి 13 (అనంత ప్రభ)
కూడేరు మండలం పి. నారాయణపురం గ్రామ సచివాలయం నందు గురువారం రోజున జయపురం రెవెన్యూ పరిధిలోని భూముల రైతుల కు ఇటీవల భూ రీ సర్వే లో భాగంగా రైతులకు నోటీసు ఇచ్చి భూములు కొలవడం జరిగింది, ఆభూములు సంబంధించి గ్రౌండ్ వాలిడేషన్ బ్లాక్ 12 లో భూముల మధ్య వ్యత్యాసాన్ని, గట్ల మధ్య వ్యత్యాసాన్ని ఒక ఐదు సెంట్లు అటు ఇటు భూముల మధ్య తేడాను రైతుల సమక్షంలో తెలియజేయడం జరిగింది. ఆ భూములకు సంబంధించిన రైతులు కూడా రైతులకు సర్వే అధికారులకు సహకరిస్తూ గ్రౌండ్ వ్యాలిడేషన్ వివరాలను తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో తహసీల్దారు మహబూబ్ బాషా,రీ సర్వే డిప్యూటీ తహసీల్దార్ ప్రసాద్, మండల సర్వేయర్ అయోష సిద్ధికి, గ్రామ సర్వేయర్లు మరియు గ్రామ రెవెన్యూ అధికారులు పాల్గొనడం జరిగింది.

# కూడేరు ఎస్సీ కాలనీ నందు తాగునీటి కోసం బోరును ఏర్పాటు చేసిన తెదేపా నాయకులు



కూడేరు, మార్చి 13 (అనంత ప్రభ)
కూడేరు మండలం స్థానిక మండల కేంద్రంలోని ఎస్సీ కాలనీ నందు తాగునీటి కోసం కాలనీవాసులకు గురువారం రోజున ఆర్థిక మంత్రి పయ్యావుల కేశవ్ ఆదేశాలతో నూతన బోరును ఏర్పాటు చేశారు. 70 అడుగుల కే నీరు సమృద్ధిగా పడటంతో కాలనీవాసులు తెదేపా నాయకులు గంగ పూజను నిర్వహించారు. గత కొన్ని నెలలుగా త్రాగునీరు లేక ఇబ్బంది పడుతున్నా ఎస్సీ కాలనీవాసులకు బోరును ఏర్పాటు చేయడంతో మంత్రి పయ్యావుల కేశవకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో స్థానిక తెదేప నాయకులకు గ్రామ సర్పంచ్ మేనుగ లలితమ్మ, జయప్రకాష్ గౌడ్, బాటా వెంకటేష్, బొమ్మయ్య,గొల్ల వెంకటేశులు, ఎద్దుల సుధాకర్ నాయుడు, ఆంకే బీమా, రాయమ్మల వెంకటేష్, చిన్న ఈశ్వరయ్య, తదితరులు పాల్గొన్నారు.

# బుచ్చయ్య గారి పల్లి గ్రామంలో పల్లెనిద్ర కార్యక్రమం



పుట్టపర్తి, మార్చి 13 (అనంత ప్రభ)
గౌరవ ఎస్ పి మేడమ్ పుట్టపర్తి, గారి ఆదేశాల మేరకు నిన్నటి దినం అనగా తేదీ 12.3.2025న రాత్రి పుట్టపర్తి డిఎస్పి బుక్కపట్నం మండలం , బుచ్చయ్య గారి పల్లి గ్రామంలో పల్లెనిద్ర కార్యక్రమం నిర్వహించినప్పుడు అక్కడ ఎస్సీ కాలనీ నందు గల ప్రజలు వారి సమస్యలను డిఎస్పి కి వివరిస్తూ తమ కాలనీలోని ఆర్డిటి స్కూలు నందు ఫ్యాన్లు లేకపోవడం వల్ల విద్యార్థులు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారని తెలియజేయడం జరిగినది. దానితో డిఎస్పీ సార్ గారి చొరవతో ఈరోజు బుక్కపట్నం పోలీస్ స్టేషన్ నందు బుచ్చయ్య గారి పల్లి గ్రామ పెద్దలకు రెండు సీలింగ్ ఫ్యాన్ లను బుక్కపట్నం ఎస్సైపి. కృష్ణమూర్తి అయిన నేను అందజేయడం జరిగినది.